


అమ్మాయీ, అబ్బాయీ మానం సహించారు. ఏ డిగ్రీలకు ఎంతెంత ఇస్తున్నారో కట్నాల ప్రణాళిక బూజు దులిపాడు అబ్బాయి తండ్రి "పైగా మా వాడు మూడేళ్ళనుండి రెండొందలు చేసే ఉద్యోగి. రెండో మాట లేదు. కనీసం ఐదు వేలు. అదైనా పిల్ల నగల ఖర్చుకు. కానీ తగ్గేది లేదు."

ఐదువేల రూపాయల, [illegible] రవాణాలమధ్య పెళ్ళి జరిగిపోయింది.

నూతన సంసారం ప్రారంభమైంది. రాజమండ్రికి బదిలీ అయింది—ఆనందం ఉద్యోగం.

* * *

సాయంవేళ భర్త ఆగమనానికై ఉత్సాహంతో ఎదురుచూచే కమల—పండిన దొండపండు మొహంతో – లంకణాల ముని పిలా వచ్చి—కుర్చీలో వాలిపోయిన భర్త రూపు చూచి—కళ్ళల్లో నీళ్ళు సుడు తిరిగేవి.

"అంతదూరం నడిచి వస్తున్నట్లున్నారు. అసలే వేసవి" కమల తనబాధను ఓ వాడు వ్యక్తం చేసింది

"ఏం చేసేది కమలా! కార్లు వేళకి దొరకవు. మైలున్నర దూరం తప్పుతుందామరి"

భర్త ప్రవర్తన చూచి కమలకు మతి పోతుంది చేస్తున్నది కొత్తసంసారం. చూసే రెండొందలు సంపాదన. డబ్బు లేదనటానికి వీలేదు. కట్నం సొమ్ము తండ్రితో తగవులాడి తీసుకొచ్చుకున్నారు. మరెందుకీ పేదవాని బ్రతుకు! ఎంతదర్జాగా గడపవచ్చు. సంతోషం-సౌఖ్యం అన్నమాట లేదుగదా! విసుగుపడింది.

"ఎన్ని రోజులని? పోనీ ఇల్లయినా దగ్గరగా పుచ్చుకున్నారా. ఊరు చివర ఉన్నాం. ఆరోగ్యాన్ని పోగొట్టుకోవడం తప్పితే ఏముంది చెప్పండి! పోనీ ఓ సైకిలైనా కొనుక్కుంటే బాగుండిపోను."

చెవిటి ముందు శంఖంలా అయినాయి ఆమె మాటలు. మరునాడు కూడ కమల ఆ విషయాన్నే తిరిగి ప్రస్తావించింది.

కమల యింకా వదిలేటట్లు లేదని—"మరి... నాన్నకు తెలియజేయుదూ"! అని సాకు చెప్పి చూశాడు ఆనందం.

ఆనందం [illegible], డబ్బుఖర్చులంటే గిట్టదు. అందుకే కొత్తగా రాజమండ్రి వచ్చినా దూరపుబంధువులు తక్కువ అద్దెకు యిస్తామంటే—ఆఫీసుకు మైలున్నర దవ్వున్నా లక్ష్యపెట్టక ఆ ఇంట్లో దిగాడు, సౌఖ్యం గురించి—సైకిలు కొనాలంటే... రెండొందలు పోరతి, అతనికది అయిష్టం. అందుకే నెపం చెప్పి చూశాడు. కాని తను కొనుక్కోకపోతే—ఆమె ఏమనుకుంటుందో.. అదో భయం.

"ఇది మరీ బాగుందండీ! ఇంట్లో కొనుక్కునే పప్పూ-ఉప్పూ చెప్పాలా చెప్పా!

"విడ్డూరం!" ఎలాగైనా తన సంసారాన్ని తను బాగుపరుచుకోవాలనే దృఢవిశ్వాసంతో పంతం పట్టింది.

ఆనందం మరి వాదించలేదు. భార్య చెప్పిందానిలో నిజం లేకపోలేదు మరి! కాని—డబ్బు ఖర్చంటే మనసు చివుక్కుమంటుంది. తనకు... స్వార్థం చూసుకునో—భార్యమాట తీసేయలేకనో ప్రమోదం సేవించిన మొహంతో సైకిలు తొక్కాడు.

"కమలా! నీ సలహా అమోఘం" అన్నాడు సైకిలెక్కిన్న పదప తన ప్రాణం పోయనిపించిందని తోచగా...

"అవునండి! మీ సౌభాగ్యాలు మీరు చూసుకున్నారు." అదను దొరికిందికదా అని అంది కమల.

"అంతే—"

"ఉదయం పదింటికి పోతారు. తిరిగి ఆరింటికి వస్తారు. ఆ మధ్య ఎనిమిది గంటలూ ఏం తోచదు....."

"దానికి నేనేం చేసేది! ఏ ఇంజనీరునో అనుకున్నాననీ. దురదృష్టం. పోనీ—కాలక్షేపానికి నీకూ ఓ ఉద్యోగం చూడమంటావా. సంపాదనలో సంపాదన" వ్యంగ్యంగా అన్నాడు ఆనందం.

"చాలెండి! నిష్ఠూరాలు. మేంకూడ తెస్తే—దాచుకుందామనే ఆశ."

"పోనీ పత్రికలో చదువుతుండు. కాలం గడుస్తుంది."

"అబ్బ! ఎంత గడసరులు. చూశారా! అప్పుడే ఎగురు పగ్గాలు వేస్తున్నారు. చూడండి... కాలక్షేపానికని...ఓ రేడియో... కొందురూ! అందుకు కాకపోయినా మన కోసంగూ కొనాలిగా! పైగా రెండొందలు సంపాదనపరునింట్లో రేడియో లేదంటే చూసిన వాళ్లు నవ్వుతారు...ఏమండీ...ఏమంటారు!" మురిపెంగా నవ్వుతూ అంది కమల.

ఆనందం గుండె ఠక్కుమని ఆగినంత పనయింది.

"పండక్కి మీ నాన్న యిస్తానన్నాడుగా" ధైర్యంచేసి అన్నాడు.

"చాల్లెండి! మా నాన్న యిచ్చాడు—మనం పుచ్చుకున్నాం. ఏదో అన్నాడు. మీరూ అన్నారుగా—నెక్లెస్ చేయిస్తానని. ఏదీ చేయించారా మరి. అంతే!"

ఆనందం మరి మాటాడలేదు.

వారం రోజులు వారిద్దరిమధ్యా తీవ్ర చర్చలు జరిగాయి

రేడియో కొంటే సుమారు మూడొందలు ఖర్చు. తప్పేట్టులేదు. కమలపంతం నానాటికీ హెచ్చుతోంది. దానితో అతనిలో అంతర్యుద్ధం చెలరేగింది. ఇంటికొస్తే తిరుగులేదే—ఖర్చు తెలియని దిగులు. కొనకుంటే మరో దిగులు. కొత్త పెండ్లామాయె, ఏమవుతుందో, ఆ మధ్యదృష్టిలో తను లోభిగా పరిగణింపబడిపోతానేమోనని. ఈ దిగుళ్ళన్నీ—లేపని ఉక్కతో ఉక్కిరిబిక్కిరి అవుతూ—ఆలోచనల వేడితో యమయాతన పడుతూ—ఓ నిశ్చయానికొచ్చి—ఓ సాహసం చేసుకుని—తన ఖర్చుకు తిరుగులేని ధైర్యంతో (పండక్కి వెళ్ళినప్పుడు మామగారిదగ్గర వసూలు చేద్దామనే ఉద్దేశ్యం) రేడియోతోబాటు—ఫేనుకూడ కొనేశాడు ఆనందం!

కమల ఆశ్చర్యపోయింది, రేడియోకి జతగా ఫేనువచ్చిందని.

కమల మురిసిన నవ్వుల్లో—ఆనందానికి రోజులు దొర్లిపోసాగాయి.

పండుగదగ్గరపడింది. వారంముందే కమల పుట్టింటికి వెళ్ళింది. ఆనందం అయినఖర్చును లెక్కపెట్టాడు. గుండెపగిలిపోయింది. తండ్రితో తగవులాడి—ఎట్లాగో సొమ్ము తనే అట్టేపెట్టుకుంటానని తీసుకొచ్చి... చేసిన నిర్వాకం యిది. తండ్రికి తెలుస్తే ఏమైనా ఉందా! తను చేసిన ఖర్చుల్లో ఏ ఒక్కటి తెలిసినా ప్రాణాలు తీసేయడూ! తనకుమాత్రం ఖర్చంటే ఎంత బాధని. కాని—కమలమాటలు తనను సమ్మోహనాస్త్రానికి గురిచేసి—ఖర్చు అని తెగబోయేటప్పుడల్లా ఆమె కోర్కెల్ని నెరవేరుస్తున్నాడు. తద్వారా ఆమె వరహో వదనాన్ని చూసి తను సంతోషం పొందుతున్నాడు. అందులో తన కెంత ఆనందం! సంతోషం!



## అట్టమీది బొమ్మ

సర్వజన మన అహ్లాది సంవత్సరాది రానే వచ్చింది. సంవత్సరాదికి నాలుగురోజులు ముందుగానే ఇందిర పుట్టింటికి వచ్చింది. ఎప్పుడూ ఆఫీసుపనిలో మునిగితేలే అల్లుడు తనూ ఉగాది ఒక సారే వస్తాననీ, తను సెలవుదొరక్క రాలేకపోయినా, ఉగాదికైనా తప్పకుండా పంపిస్తాననీ కబురు పంపాడు. "నాకుగాదులులేవు. మీ నాన్నకేం? కావలసినన్ని ధాన్యపుగాదులున్నాయి" అని రైలెక్కుతూ అతడు ఇందిరతో అన్నాడుకూడాను. అందుచేత అల్లుడికి వెంటనే ట్వీడు సూటు ఆర్డరుచేయవలసినభారం సుబ్రహ్మణ్యం గారికి తప్పింది. కాని అమ్మాయికి చీరెలు, రెండోఅమ్మాయి సుగుణకి గౌను, పరికిణీ గుడ్డలు, తీయించక తప్పదుగా. ఇందిర దృష్టి నైలాన్లు నాణ్యంచేస్తోంది. సుబ్రహ్మణ్యంగారిదృష్టి ధరల్ని నాణ్యం చేసేది. ఈ కాలపువాళ్ళు మరీ తెలుగు మీరిపోతున్నారనే ఆలోచన చుట్టూ తిరుగుతోంది. చెన్నపట్నంలో కాపరంపెట్టాక ఇందిర బాలా మారిపోయిందని వెర్రివేటుగా ఆయన అనుమానం. నైలాన్లు దేవతలు ధరించాల్సిన వస్త్రాలని, ఇందిర లాంటివాళ్లు ధరించవలసివస్తే కనీసం ఒక తాను నైలాను ధరించాలని. బాహాటంగా ఆయన అభిప్రాయం. ఇందిర ఈ అభిప్రాయం వినగానే, ఒకసారెప్పుడో వారు "నువ్వు నా దేవతవి ఇందిరా!" అని కవిత్వంలాగ మాట్లాడబోయి మానేసిన సందర్భం గుర్తుకొచ్చి పక్కున నవ్వేసి, ఇతరులకి తనకీ కొట్టొచ్చినట్టు కనబడే తన అందం ఈ చీరలో మరెంతగా వెలిగిపోతుందో అనే ఆలోచనలోపడింది. "అమ్మాయిగారికి ఈ శారీ బ్రహ్మాండంగా వుంటుంది సార్" అని సేల్స్‌మన్ బ్రహ్మాండం అంటున్న మాటలు సుబ్రహ్మణ్యంగారి చెవి కెక్కడంలేదు. అయినా చీరకట్టుకునేది తనుకాదుగనక నైలాన్ చీరె ఒకటి తీయించినా కట్టుకునేది తనకూతురేగనక, వేరే, ఓ క్రేప్‌సిల్కు చీరో ఆయన కొనిఇస్తారని మనం ఊహించవచ్చును.






అందమునకు
ఆరోగ్యమునకు
వసంత్ సబ్బులు





వసంత్ సోప్ వర్క్సు లిమిటెడ్,
వసంత్ నగర్ :: మదరాసు.



PAKCO పాకో స్లో-స్పీడ్, కోల్డు స్టార్టింగ్, క్రూడ్ ఆయిల్ ఇంజనులు

—: ప్రత్యేక లక్షణములు :—

* పనిచేయు ప్రారంభించుట తేలిక
* తక్కువ ఇంధన ఖర్చు
* క్రమమైన నడక
* దిట్టమైన నిర్మాణం
* ఎక్కువ మన్నిక
* అద్భుతంగా పనిచేయును
* ఫాస్టు-ఫ్యూయల్, ఇంజక్షన్ పరికరములు




మద్రాసు ఆంధ్ర, కర్ణాటక, కేరళ రాష్ట్రములకు ఏజెంట్లు:

Grams: "LAMP" K. S. SHIVJI & CO., (Estd. 1903)

Phone: 3617 పోస్టు బాక్సు నెం. 8, 178-79 బ్రాడ్వే, మద్రాసు-1


# గులాబీ ముళ్ళు

సుఖం! ఎంత డబ్బువెచ్చిస్తే వస్తుంది ఆ అదృష్టం – అన్నభావం అతనిలో కలిగి అయిన ఖర్చును మరపించేట్టు చేస్తుంది.

ఆనందం ఆ ఇంటికి వెళ్ళాడు.

అల్లుడ్ని చూచి సుందరరామయ్యగారు తెగపొగిడారు.

"పోనీలే అల్లుడూ! అన్నీ పొంగుపర్చుకున్నావు. సంతోషం" అన్నారు.

ఆనందం తబ్బిబ్బయిపోయి "మరి......" అంటూ నసికాడు.

"ఓహ్! అన్నట్టు చెప్పమరిచా! మొన్ననే ఫర్నిచరుకు ఆర్డరు చేశా. తయారవుతున్నాయి. మహాఅయితే ఈ నెలాఖరులోగా పంపించేస్తా" అన్నారు సుందరరామయ్య—కూతురుకేసి అసోలా చూస్తూ.

ఆనందం గాలంపునా నీరైపోయి, నీరసంతో అథోలోకానికి కుంగిపోయాడు. రేడియోఫోనులబాపతు సొమ్ము పుచ్చుకుందామని గంపెడాశతో వచ్చాడు. గంపంత నిరాశ ఎదురైంది. దెబ్బతో తల తిరిగిపోయింది. 'తనకెందుకా పాడిఫర్నిచరు? కావలసింది డబ్బుగాని!' ముఖం చిన్నబోయింది.

"అయినా మాకెందుకండీ అవి...!" దుఃఖం దిగమింగుతూ అన్నాడు.

"ఏదో పెద్దతనమంటుంటే—మనకెందుకండీ మధ్యన అభ్యంతరం. అవి ఎలాగూ అవసరం కావా?" అమాయకంగా అభినయించి అంది కమల.

"ఔను! డబ్బూ అవుసరమేగా!" అనుకున్నాడు ఆనందం.

పండుగకాస్తా సరుకుతీసింది.

విడుకంపులు చేజిక్కలేదనే దిగులుతో— ఆనందం, నిరానందంగా ప్రయాణమయ్యాడు.

"అమ్మాయి రెండురోజులుండి వస్తుందిలే అల్లుడూ!"

"రెండురోజులు కాదు. రెండు పుష్కరాలు ఉంచుకోండి" ఉక్రోషం పట్టలేక దుఃఖంలో—నిరాశా—ఆవేశంలో స్వగతంలో అనుకున్నాడు.

మూన్నాళ్ళపిదప కమల ప్రయాణమైంది. నాన్నయిచ్చిన డబ్బును పెట్టె అడుగున భద్రపరచింది.

"అమ్మాయ్! ఇల్లాక ఏం చెపుతావో, ఏం చేస్తావోమరి. నాచే అబద్ధం పలికించావు. పాపం! అల్లుడు నన్ను అపార్థం చేసుకుంటాడు" ఇంకేకదుల్తుండగా సుందరరామయ్యగారు 'ఫీ'లయ్యారు. కమల అంతా చూసుకుంటూనే అన్నట్లు ప్రతిగా—భావగర్భితంగా నవ్వింది.

భర్తను చూడగానే కమల వదనంలో విచారం పులుముకొంది.

'చూశారా! మీరుండగా తెగపొగిడే, ఫర్నిచర్ కొనేయిస్తానన్నారా? మీ రీలా ఉగాదికి పెళ్లి-ఈ సంవత్సరం విలువైన సంవత్సరం తప్పక కొనేయిస్తానని చెప్పమన్నారు!" అన్నారు. చూడండి! మీరుంటే ఒకలా, లేకపోతే మరోలా... ఇదంతా మంచితనమ్మా ఉదాసీనతకేగా. ఇలా అని తెలుసి అసలు చెయ్యకపోవటమే" ఫుటేంటిపై పట్టరాని కోపాన్ని అభినయిస్తూ అంది కమల.

ఆ మాటలు వినేసరికి ఆనందం తల మెత్తాడు. 'ఇవ్వక్కర్లేదు పైగా యెంత నమ్మక ద్రోహం' అన్న కోపం - 'ఎందుకో ముఖ్య పీఠిక బుర్ర. తన కొమ్మాత్రం చేయించుకునే తాహతే లేదా' అన్న ఓ పిచ్చి పట్టుదల కసి-ఈర్ష్య-ఒకదానిని మరొకటి పెనవేసుకుని అతని అభిమానాన్ని రెచ్చగొట్టి ఉన్మాదిగా చేశాయి. ఆ ఉన్మాదస్థితిలో అగ్నికణాలు రగుల్కొనే హృదయంతో ఫర్నీచరుకు ఆర్డరు జారీ చేశాడు ఆనందం.

'ఆయాస' గారి కోపాన్ని పట్టుదలను చూచి ఆశ్చర్యంతోబాటు భయం కూడా వేసింది కమలకు.

ఫర్నీచరు వచ్చింది. వచ్చి ఏకు పచ్చ నోట్లను 'పరహస్తం' చేయించాయి. పట్టె మంచం-కుర్చీలు-సోఫాలు రేడియో స్టాండు డ్రెస్సింగ్ స్టాండు-టీపాయి .. ఇంకా.. వాటిని ఉచితస్థానాల్లో పెట్టడానికి ప్రత్యేకంగా అంతటా ఆనందం ఉపక్రమించాడు. వాటిని దర్శనంలో ఎంతో ఉత్సాహం - ఎన్నో అనూహ్యమైన సంతోషం - గర్వం - తమీసుని ఆనందంలో చోరబడ్డాయి.

సాయంత్ర సమయానికి పని పూర్తయింది. బుగ్గ బల్బు వెలిగిస్తూ ఉఫ్ అంటూ సోఫాల్లో జారగిలబడ్డాడు ఆనందం. కమల నవ్వుల పువ్వులు చిందిస్తూ భర్త పక్కనే కూర్చుంది. ఆనందం ఆమె ముఖంలోకి అప్సరస నాట్యం చేస్తున్న విరహావేశ నాట్యవిలాసంలోని, అంగవిన్యాసాలను తిలకిస్తున్న శచీపతిలా-'ఆశ'గా చూచాడు. విశ్వనాథ మాధి రేడియో తన సంతోషాన్ని వెలిబుచ్చుతూ-ప్రేమగీతాన్ని ఆలాపిస్తుంది. ఈ సరసాన్ని చూచి ఫేన ఫక్కున నవ్వింది గుండ్రంగా తిరిగిన దాని నవ్వుకు కమల పయ్యెద అవాంగం మొహాన్ని 'మాయా'లా కప్పేసింది. ఆనందానికి ఇంకేమీ కనిపించలేదు. బ్రహ్మానందంలో తేలిపోయాడు. ఆ ఆనందంలో కలలో విహారిస్తూ ఓసారి ఇంద్రలోకం దాకా వెళ్ళొచ్చాడు

రేడియో-ఫేను-ఫర్నీచరు-సైకిలు - వస్తువులు ... వినిమయ్య తన జీవితం గడుస్తుందని తెన్నడూ భ్రమపడలేదు. తానవి లేను వాటిని కొనే తాహతు లేకకాదు. ఉంది! ఐతే డబ్బు దుబారా చేయడం తన జీవితలక్ష్యం కాకూడదనక. తన కోరికలు వాళ్లో సైకిలు కొనుక్కోమని తల్లి పోరగా. కాని తనే వద్దన్నాడు; అక్కర లేదు. తనకు గుర్రు ఎక్కువవుతుందని సాకు చెప్పాడు. అలా గారెడీయేనా!. తండ్రి బిక్కమొహం వేయడం చూచి తనే జోక్యం చేసుకుని ఎందుకమ్మా-నా నగ పుకుభంగం! అని తల్లి దృష్టి పథాన్ని మార్చాడు. తన సౌఖ్యాలను త్యజించిన త్యాగాలను ప్రోత్సహించి నిగాడం

# వసంత విలాసము

★

## వింజమూరి శివరామారావు

క్రొత్త వసంత విలాసములో
చిత్తములన్ని వికాసములే!......
కోయిల హాయిగ గొంతు నెత్తుమా
కోయని తీయగ కూయునదే॥

పూవు లన్ని వన్నెలు చిన్నెలుగా
తావులతో విరబారినవి!
తేటులన్ని మత్తిల్లి మెలగా
పాటలతో తిరుగాడినవి॥

రెమ్మ రెమ్మ లే జివురాకులతో
కొమ్మలన్నియు పువురేకులతో
పులకించిన వీ చక్కని తోటలు!
పలికించెనవే చల్లని పాటలు॥

చలి చీకటులే దరిజేరవు మా
తెలుంగు పొలమ్ములో!
కలకాలము వెన్నెల నెమ్మదిలో
వెలుంగు బలమ్ముతో॥

ప్రజాజనమ్ములు శుభ మందుటకై
శార్వరి యుర్వికి వచ్చినదీ!
శాంతియు అభ్యుదయము ఉజ్జీవము
కాంతియు మనకై తెచ్చునిదే॥

బాగా చదువు సాగించాడు. తన ప్రవర్తన చూచి స్నేహితులు 'పిసినిగొట్టు' అనేవారు. కాని-తండ్రికి తనంటే ఎంతో మమత. తనను చూసి గర్వంతో 'ఇప్పట్నుంచీ ఇలా పొదుపు చేస్తుంటే కొన్నాళ్లకి ఇండియాకే కోశాధికారి అవుతావురా' అని అనే వారు. వారి కొడుకు (నాన్నకు) అంత కాలం పోయిందని ఎంతో విచారంగా చెప్పారు. పెంపయిన కొడుకులో దాచిన సౌమ్యంతో నిరాడంబరంగా హాయిగా సాగిపోయిందట.

అంగుళం కూడా లేక పోయారా...మరి... తనో.. తనమాత్రం ఏం చేశాడు?... తనలో-అనాటి ఆలోచనత్వం యిప్పుడు ఎక్కడకు పోయింది?...తనింత జల్సాగా ఖర్చు చేసినాడే... నాన్నకు తెలిస్తే ఏమైనా ఉందా!

ఆనందం-తనలో కలిగిన యీ మార్పుకు ఆశ్చర్యపడ్డాడు. మరునాడు నాన్నగారికి ఉత్తరం వ్రాశాడు 'తనకు జరిగిన అవమానానికి తను బాధపడటం లేదు గాని - మీరు తప్పుదారి పట్టినందుకు చింతిస్తున్నానని-ఒకరిని యాచించేసిన తనకు లేదని - తను ఫర్నీచరు చేయించుకున్నానని' వ్రాశాడు.

ఉగాది వచ్చింది. కొత్త ఉడుపులు రెండొందలు అయ్యాయి. కమల సలహామీద తల్లిదండ్రులకు సెల్కువి కాజోతా పువ్వుకుని పార్సెలు చేశాడు. పార్సెలు చేసినప్పటి - తను చేసిన యీపనికి మాతాపితరులు ఎంత సంతోషిస్తారోనని లోలోన ఊహించుకుంటూ - ఆ సంతోషంలో పరిసరాలనే మరచిపోయి-ఆఫీసు టైము కొంచెం దాటినసంగతి తెలీనిస్థితిలో ఇంటికి వెళ్ళబోయి యాంత్రికంగా ఆఫీసు కొచ్చేశాడు.

"సారీ.. కొత్త సంవత్సరం..." సైకిలు తీసుకుంటూ అన్నాడు ప్యూను. సంతోష సముద్రాన పయనిస్తున్న ఆనందం - అప్రయత్నంగా జేబులోకి చెయిపోనిచ్చి-అందిన ఐగునోటును అతని చేతిలో నుంచి - అడుగులు వేస్తూ - శూన్యంలో ఎక్కడో స్వర్గం కనిపిస్తున్నట్టు - పుష్పకవిమానం అధిరోహించి తను పయనిస్తున్నట్టు - ఆ లోకానికి తనను సర్వాధికారిగా నియమిస్తూ అక్కడి దేవతలు పటం కడుతున్నట్టు - ఆ దేవసభలో - దేవవేశ్యలు రతి మన్మథ సౌందర్యంగారు నృత్యాలు చేస్తూంటే - తన పక్కనే ఉపవిష్టురాలైన ధర్మపత్ని - శచీదేవి - ..... తపీమని కాలి గోడను ఢీకొనకుండా ఆనందం పాపం! బాహ్యంలోకి రాలేదు. టక్ ...టక్ ...టక్ ...టక్ ల మధ్య సన్నని మృదువైన కోకిల కంఠము స్వరంలా వినిపించిన టైపిస్టు సిస్టర్ నవ్వు వినిపించేవరకూ తనెక్కడున్నదీ స్ఫురణకు రాలేదు

హాలులోని ఎలక్ట్రిక్ బల్బు అతనికి పగులుకు-ఇది ఆఫీసు టైము కొచ్చినట్టు-హేళనగా-హాస్యరికంగా-చులకనచేసి-తెల్లని కాంతులతో నవ్వింది.

"సమర్! మిగిలింది తర్వాత కంప్లీట్ చేద్దువుగాని. ఇక వెళ్ళు" అంటూ-అతను వెనుదిరిగాడు. పాపం! తనిచ్చిన స్టేట్మెంటు యింకా పూర్తికాలే మా! అందరూ వెళ్ళిపోయినా-ఆమె ఉండిపోయింది అనుకున్నాడు.

# ★ గులాబీ ముల్లు ★

ఆయన మాటలు విని ఆమె ఆశ్చర్య పోయింది. 'ఎన్నడూ లేని కనికరం ఈనా టేమిటని!'

భర్త నడవడికలో దినదినానికీ మార్పు గోచరించడంతో కమల హృదయం సంతో షంతో నిండిపోయి దానిని వ్యక్తీకరించ కుండా ఉండలేకపోయింది. పెళ్ళయినప్ప టికీ యిప్పటికీ ఎంత వ్యత్యాసముంది! ఆనాటి ఇంట్లో-ఈనాటి ఉత్సాహం- ఆనందం-ఆడంబరం-అందం ఎక్కడుంది!' సంసారం ఎంత హాయిగా దొర్లుకుపోతోంది యిప్పుడు!

ఓనాడు అకస్మాత్తుగా ఆనందం గుండె లో బండ పడింది. అతని పాలిట యమ దూతలా తండ్రినుండి జాబు వచ్చింది. కమల చూచింది ఆమె కళ్ళు తిరిగినై. ఇరువురూ కంపితులై చాలసేపు ఆలోచించారు. ఏమీ తోచకపోయింది. "ఎలాగ?" అనే అపరిష్కృ తంగా ఉన్న ఆ ఒక్క మాట ముక్కంటి మూడో కన్నులా భయంకరంగా వారి దృష్టిపథంలో గజగజలాడుతూ-తీరని సమ స్యగా తయారయింది.

"ఒకటి చెప్పమంటారా?" ఆమె కను బొమలు ఎగరేస్తూ అంది. నవ్వింది...

ఆనందం ఉలిక్కిపడ్డాడు

"మామగారింటికి ఉత్తరం వ్రాయండి. మన కొడుకు కొనుక్కున్నాడు యిల్లు" కమల అంది.

ఆనందం బుర్రలో ఒక్క ఆలోచన తట్టినట్టయింది-భార్య సలహా విన గానే వినుకుంటే-ఎన్ని కష్టాలు పోతాయో తెలియనట్లు ఖర్చయింది ఇల్లు కొంటు న్నాను. కొడుకు సంపాదన సగం డబ్బు పంపాను. ఇప్పుడేలా? ఇచ్చేది? ఏమని సమాధానమివ్వాలి? ఈ చిన్నపనికి తలపోసి బావగారి సలహా తన తప్పిదాన్ని కప్పిపుచ్చేం దుకు బెస్ట్‌గా ఉండకపోదా-'బావగారికి బ్రహ్మాండమైన ఉపాయమే!' అని చెంపన పడిపోయి తండ్రికి లేఖ వ్రాయసాగాడు. నిట్టూర్పులు విడిచాడు.

కమలకూడా తనగదిలోకి పోయి— కూతురికి జాబు వ్రాయటం మొదలు పెట్టింది.

* * *

మామగారి ఉత్తరం చూడగానే సుంద రామయ్యగారు — వియ్యంకుడిగారి ఉత్తరం పట్టుకుని చూసి ఆ యిల్లు తను కొంటా డేమోనని.

అక్కడ వియ్యంకుడు కూతురి వైపు కొరాలు విసురుతూ మాట్లాడుతున్నాడు.

"ఏమిటండీ! అనవసరపు ఖర్చులూ వాడూనూ! ఉగాదినాడు ఎంత తిరి గేశాడో ఏమిటో - మాకు బట్టలు పంపిం చాడు. ఎవరు తినమన్నాడు అబ్బ చెప్పండి — పోనీ — మాకేం బట్టలులేవా? ఊఁ! అంటూ కని — ఇక్కడ యిల్లు అమ్మకానికి వచ్చింది, ఉన్న డబ్బంతా పంపరా అని ఉత్తరంతో ఈ ఉత్తరం వ్రాసే — మా వాడి సమాధానం! తెల్లబోయి తిరిగి వాళ్ళం మాకెందుకూ అని ఆ తిక్క కొమ్ముల్లో వ్వన జవాబు!" అంటూ వాడిపోతున్నాడు.

వియ్యంకుడిగారి మాటలు విని సుంద రామయ్య ముక్కుమీద వేలేసుకుని సిగ్గుతో-తిరుగు ప్రయాణం కట్టాడు - ఇంకేం ఇల్లు కొనేసి.

జరిగినదంతా కూతురుకు - తెలియజేస్తూ - నువ్వు చెప్పినట్లు ఆయిల్లు కొనేం వెనుదిరిగి వచ్చేదాం - అంతా ఒట్టిదేనని — వాళ్ళకు మీరు బట్టలు పంపించడంవల్ల - అలా యింకా ఎంత ఖర్చు పెడుతున్నారోనని — అందుకు మీనుండి - యిల్లు కొందామనే మిషతో సొమ్ము సంగ్రహిద్దామని - ఉత్తరం వ్రాయ డమే తప్ప మరేమీ లేదని, వ్రాస్తూ — దానితో మూడు వేలు మణియార్డరు పంపుతూ - ఇల్లు కొనలేకపోయాను. ప్రతిగా అల్లుడ్ని స్వీకరించమని వ్రాశాడు.

* * *

ఆనందం ఆఫీసులో ఉండగా ప్రమో షను వచ్చిందని చల్లని కబురు మెల్లగా తెలిసింది దానితోపాటు విశాఖపట్నానికి ట్రాన్స్‌ఫర్. తన అదృష్టానికి తనే పొంగి పోయాడు ఆనందం.

పొంగుతు ఉన్న సాగర తరంగంలా పెందరాళే ఇంటికొచ్చి పడ్డాడు.

కమల వాసకసజ్జికలా ముస్తాబై - గులాబీ పొదలవద్ద నిల్చుని దీర్ఘంగా చూస్తుంది. ఆనందం వెనుకగావెళ్ళి-కనుదోయిని - హస్త ద్వయంతో మూశాడు.

---

టీచర్:(కొత్తఅబ్బాయితో) అబ్బాయ్! నీ పేరేమిటి?

కొత్తఅబ్బాయి: రామన్.

టీచరు: నీవు టీచర్‌తో మాట్లాడేటప్పుడు "సర్" ఉప యోగించాలి. తెలిదా?

అబ్బాయి: సర్ రామన్.

---

"అబ్బ!' అంది కమల.

ఆనందం కంగారుపడ్డాడు. "అరెరె! నువ్వనుకున్నావా" అంటూ ఆమె చేతులు తీసుకుంటూ లాలనగా అన్నాడు.

'లేదులెండి. అంత అజాగ్రత్తగా లేను"

"ఓహో!"

"అన్నట్టు...ఓ శుభవార్త."

ఆనందం ఆశ్చర్యపోతూ ఇంటికి గానీ సమాచారం వచ్చిందేమోనని "తెలుసు" అన్నాడు ముక్తసరిగా.

"ఏమిటది?" కమల కిలకిలనుంది.

ఆనందం చెప్పాడు.

"నిజంగా' కమలమేను పులకరించింది.

"అరె! అలా ఆశ్చర్యపోతావేం. ఇంత కంటే శుభవార్త నీకేమైనా తెలుసా?" హేళనగా నవ్వుగా అన్నాడు.

"ఊఁ" అంది చిలిపిగా.

"ఏమిటది?" మారాముగా అడిగాడు ఆనందం.

"మరి...మరి... చెప్పమంటారా" అంటూ తను యింట్లోంచి అబద్ధం ఆడించడంనుండి-తండ్రి వ్రాసిన లేఖసారాంశంతో మూడు వేల మణియార్డరు అతనికి పెట్టింది

ఆనందం ఆశ్చర్యపోయాడు. కమల మేధాశక్తికి అబ్బురపోయాడు. ఆ ఆనందోద్వేగం ఆమె అధరాలకు మాటాడ డానికి తావివ్వకుండా - చుంబన తాళం వేసేశాడు.

ఆమెకు ఊపిరి సలుపలేదు.

"అంతా అదృష్టంకదండీ! ప్రమోషను - మా ఊరికి బదిలీ పండుగనాటి సాలగ్రాం పెళ్లు— మూడు వేలు బహుమతి...

"...నిన్ను చేపట్టడం" పూర్తిచేశాడు ఆనందం.

కమల అతని బాహువు నుండి తప్పించు కుంది.

గులాబీపొదల్లో-ముళ్ళతో పరివృత మైన గులాబీపూవు - వాని మధ్యనుండి - ముళ్ళ బారినుండి తప్పించుకుతూ- కొన్ని గాఢ్యాన్ని కమల త్రుంచడం - ఆనందం చూచాడు.

ఆ దృశ్యాన్ని చూడంతో తన గతజీవితం స్ఫురణకొచ్చింది ఆనందానికి. లోభిత్వ మనే ముళ్ళసముదాయంలో యిరుక్కు పోయిన తనకు-దానినుండి వేరుచేసిన గులాబి పూవులా ఆమె తనను లోభిత్వానికి దూరం చేసింది. అనుకుంటూ - ఆమెను చేరువగా వెళ్ళి పువ్వు తీసుకుని ఆమె కబరీభరంలో 'నీ తలలో ఉంటే దానికి తరించింది - నీ సాంగత్యంతో నాజీవితం అంతే తరిం చిందికమలా!" అంటూ ఆమెకు కృతజ్ఞత తెలిపాడు. ★